

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 24-08-2025 సంపుటి : 07 సంచిక : 106 పేజీలు : 8 వెల : రూ 3-00



# సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారు..

## సాధ్యం చేసి చూపించాం: ఏపీ సీఎం



కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు తాజాగా పెద్దాపురం నియోజకవర్గంలో పర్యటించారు. సీఎంకు స్థానిక నాయుకులు, ప్రజలు అఖండ స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మొహంలో ఆనందం చూడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు 'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మొహంలో ఆనందం చూడాలి' అని చంద్రబాబు అన్నారు.

'ఉమ్మడి జిల్లా వాసులు చాలా సౌమ్యులు. ఇలాంటి చోట కూడా గతంలో రౌడీయిజం చేశారు. మేం పెద్దాపురంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంటును ప్రారంభించబోతున్నాం. వర్షాకాలంలో దోమల వల్ల రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్స్ ఉపయోగించి రాష్ట్రంలో దోమల సమూల నివారణకు చర్యలు తీసుకుంటాం. సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారు. సాధ్యం కాదు అన్నారు. సాధ్యం చేసి చూపించా. 2027లో పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమృత్ పథకంలో పెద్దాపురం, సామర్లకోట మున్సిపాలిటీల్లో 75 కోట్ల రూపాయలతో ఇంటింటికి మంచినీటి కుళాయి వేయిస్తాం. ఎన్డీఏకు పెద్దాపురం నియోజకవర్గం కంచుకోట. ఇక్కడ మరొకరికి అవకాశం ఇవ్వకూడద'ని చంద్రబాబు పేర్కొన్నారు.




# అది సుప్రీం తీర్పు, నా వ్యక్తిగతం కాదు

## హోం మంత్రికి సుదర్శన్ రెడ్డి కౌంటర్

న్యూఢిల్లీ: వామపక్ష తీవ్రవాదం బలపడటానికి సల్వా జుడుంపై సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పు కారణమంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, 'ఇండియా' ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి సుదర్శన్ రెడ్డి శుక్రవారంనాడు స్పందించారు. తీర్పు ఇచ్చింది సుప్రీంకోర్టు అని, తాను వ్యక్తిగతంగా ఇచ్చిన తీర్పుకాదని ఆయన వివరణ ఇచ్చారు. డిబేట్‌లో డీసెన్సీ అనేది ఉండాలని, అయితే ఈ విషయంలో హోం మంత్రితో తాను డిబేట్ చేయదలచుకోవడం లేదని మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలను రెండు వ్యక్తుల మధ్య పోటీగా చూడరాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీగానే చూడాలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



అమిత్‌షా ఏమన్నారంటే..'ఇండియా' కూటమి అభ్యర్థిని ఉద్దేశించి అమిత్‌షా శుక్రవారంనాడు కేరళలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, రెడ్డి ఇచ్చిన సల్వాజుడం తీర్పుతో వామపక్ష తీవ్రవాదం బలపడిందని ఆరోపించారు. నక్సలైట్లకు గట్టి మద్దతుదారుడైన సుదర్శన్‌రెడ్డిని విపక్ష 'ఇండియా' కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసుకుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లపై పోరాటానికి గిరిజన యువకులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సల్వా జుడుం' చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అంటూ 2011లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు.

# ఢిల్లీలో రెడ్ అలర్ట్...ఉరుములు మెరుపులతో వర్షాలు

న్యూఢిల్లీ: భారత వాతావరణ శాఖ శనివారం సాయంత్రం ఢిల్లీలో మూడు గంటల పాటు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో కూడా భారీ వర్షాలు పడవచ్చని ఢిల్లీ వాసులను ఐఎండీ హెచ్చరించింది. సాయంత్రం 5.11 గంటల నుంచి రాత్రి 8.11 గంటల వరకూ ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయి. ఢిల్లీ, పరిసర ప్రాంతాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, భారీ వర్షాలకు రాకపోకలపై తీవ్ర ప్రభావం ఉంటే అవకాశం ఉన్నందున ప్రజలు లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు అప్రమత్తం చేశారు. సివిల్ లైన్స్, రెడ్ ఫోర్ట్, లజ్‌పట్ నగర్, నరేల, బావన, అలిపూర్ ప్రాంతాల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీలోని పలు ప్రాంతాలతో పాటు ఎన్‌సీఆర్‌లోని నొయిడాలో భారీ వర్షపాతం నమోదు కావడం, పలు చోట్ల జలదిగ్బంధాలు, ట్రాఫిక్ జామ్‌లు చోటుచేసుకున్నాయి. ఆదివారంనాడు కూడా ఉరుములు మెరుపులతో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాల పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. నార్త్, సెంట్రల్, సౌత్, సౌత్‌ఈస్ట్ ఢిల్లీలో పలుచోట్ల వర్షపాతం నమోదు కావడం, సుమారు 10 ఫిర్యాదులు ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌కు వచ్చాయి. గంటలోపే పరిస్థితిని చక్కదిద్దినట్టు అధికారులు తెలిపారు.



# వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామపంచాయతీలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం కలిగి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇళ్ల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం "డ్రై డే"పాటించి నీటి ట్యాంకులు శుభ్రపరచుకొని ఎక్కడా నీరు నిల్వ లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. సచివాలయాలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజలందరూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై చెత్తను చెత్తబుట్టలో వేయండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, వ్యర్థాలను వేరు చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. మన ఊరు పరిశుభ్రత మనందరి బాధ్యత అనే ప్లే కార్డులు చేత పట్టుకొని సిరివెళ్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డిపిఓ లలితా బాయ్, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ కవర్లు వద్దు కాటన్ బ్యాగులను వాడండి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23-స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర ? స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సంపాదకీయం

ఆదివారం 24-08-2025

## అరెస్ట్ అయితే ఔట్...

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు రభస చేశాయి. నేరారోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉ ఒడదు. ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిష్పక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకుండానే... కేవలం ఆరోపణల మీద అరెస్ట్ అయినా సరే... పదవి వదులు కోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉ ఒటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెలరోజులకు మించి కలంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు. దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5ం చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోణపలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. లేనిపక్షంలో 31వరోజు నుంచి ప్రధాని పదవి ఉండదు.ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4ం జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్ధతిలో ఆర్టికల్ 239ంలో 5వ క్లాజ్‌ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అందుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు. ఇంత తీవ్రంగా వాళ్లు వ్యతిరేకించడానికి కారణం కూడా ఉంది.ఇది ప్రతిపక్షాలను అణగదొక్కే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లు అని ఆ పార్టీలు అంటున్నాయి. అధికార పక్షం ఏదైనా రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాకపోతే.. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని సీఎంలను మార్చేస్తారు.అరెస్టు అయిన వారు నేరస్తులు కాదు. నేరం నిరూపితం అయ్యే వరకూ నిందితులు అంతా నిర్దోషులే. 30రోజుల్లో ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగించడం అంటే నేరం చేయకుండానే శిక్ష విధించడంకేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ పేట్రేగిపోతాయి. ఇప్పటికే.. వాటిని రాజకీయాల కోసం వాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చట్టం వస్తే.. అది మరో రాజకీయ అస్త్రం అవుతుంది.ప్రభుత్వాలను అస్థిర పరచడం కోసం.. ఈ ఏజన్సీల ద్వారా అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపుతారు. ఈలోగా ప్రభుత్వాలను మార్చేస్తారు.

# తెలంగాణలో రైతులకు యూరియా సంక్షోభం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ కుతంత్రం**

**ఏ.సంజీవ్ ముదిరాజ్‌జనరల్ సెక్రటరీ, టీపీసీసీ**

మహబూబాబాద్, ఆగస్టు 23, తెలంగాణలో కొనసాగుతున్న యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి సంకేతం కాదు. అసలు విషయం ఏమిటంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుండటంతో, దానిని బదనాం చేయడానికి కావాలనే సృష్టించిన రాజకీయ కుట్ర. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే తెలంగాణ ప్రభుత్వం సుమారు ఏడు లక్షల టన్నుల యూరియా బఫర్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచి రైతుల అవసరాలను ముందుగానే తీర్చడానికి సన్నద్ధమైంది. కేంద్రం సరఫరా చేసే యూరియా రాష్ట్ర డిపాజిట్ సెంటర్లకు చేరి, మార్క్‌ఫెడ్ గోదాముల్లో నిల్వ చేసి, అక్కడి నుంచి పాక్స్, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్లకు 60:40 నిష్పత్తిలో పంపిణీ చేసే పారదర్శక వ్యవస్థను అమలు చేసింది. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుగానే చర్యలు తీసుకున్నదని స్పష్టంగా చూపిస్తున్నాయి.అయితే తెలంగాణకు కేటాయించిన కోటాను సరిపడా విడుదల చేయకుండా, కేంద్రం కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తోంది. ఈ వెనుక ఉన్న ఉద్దేశ్యం స్పష్టమే ? బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రైతులను లక్ష్యంగా చేసుకుని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని చూస్తోంది. ఎక్కువ కేటాయింపులు చేసినప్పటికీ, తక్కువ పరిమాణమే సరఫరా చేసి, సరఫరా గొలుసును అడ్డుకోవడం, రైతులలో అవసరంలేని భయాందోళనలు కలిగించడం జరిగింది. సహకార సమాఖ్య పద్ధతిని అనుసరించాల్సిన చోట, కేంద్రం యూరియాను రాజకీయ ఆయుధంగా వాడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ ఎంపీలు ఈ అంశంపై ఢిల్లీలో పలుమార్లు ప్రాతినిధ్యం వహించారు. అంతే కాకుండా ఏఐసీసీ సీనియర్ నాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా తెలంగాణ రైతుల తరపున గొంతు వినిపించారు. ఇది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయి లోనూ రైతుల తరపున పోరాటం చేస్తున్నదని నిరూపిస్తుంది.ఈ సంక్షోభం మధ్యలో టీఆర్‌ఎస్ (బీఆర్‌ఎస్) పార్టీ యొక్క రాజకీయ స్వార్థం రైతులకు మరింత అవమానాన్ని తెచ్చింది. సెప్టెంబర్ 9 లోపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తేనే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బహిరంగంగా ప్రకటించడం రైతుల భవిష్యత్తును ఢిల్లీ రాజకీయాల్లో బేరసారాల సాధనంగా మార్చే నీచ రాజకీయమే. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తుంటే, బీఆర్‌ఎస్ మాత్రం రైతుల ఇబ్బందులను తమ రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకుంటోంది.కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి స్పష్టమైనది. తెలంగాణ రైతులు భయపడాల్సిన అవసరం లేదు. ఈ కొరత కృత్రిమంగా సృష్టించబడింది. వాస్తవానికి ప్రతి ఎకరానికి రెండు సంచుల యూరియానే సరిపోతుంది. అంతకంటే ఎక్కువ వాడటం రైతులపై ఆర్థిక భారమే కాకుండా నేల ఆరోగ్యానికీ హానికరం. కాబట్టి సరఫరా కొనసాగించడమే కాకుండా, రైతులకు సరైన వినియోగం పై గ్రామస్థాయి కమిటీలు, పాక్స్, రైతు సేవా కేంద్రాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాము. ప్రతి రైతుకు సమానంగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటాం. ఈ విధంగా అవగాహన పెంచడం ద్వారా, కేంద్రం సృష్టిస్తున్న కొరతనీ, భయాన్నీ కలిసి తిప్పికొడతాం.ఈ సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యలేమి కాదు, ఇది కేంద్రం చూపిస్తున్న అసహకత, టీఆర్‌ఎస్ ప్రదర్శిస్తున్న స్వార్థం. బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంధనం చేయడానికి కొరత సృష్టిస్తోంది, బీఆర్‌ఎస్ మాత్రం దానికి తోడు రాజకీయ లాభం కోసం రైతుల కష్టాలను వాడుకుంటోంది.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి.

**మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**

**డీజే లకు అనుమతులు లేవు.**

**గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం.**

**వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**


**: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడు తూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియు తంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది.24×7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు.తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉ ండేలాగా ముందుగానే చూసుకోవాలి.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమిషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# చేనేత రంగంపై జీఎస్టీ ఎత్తివేయాలి

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి**

హైదరాబాద్:చేనేత రంగంపై గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ( జీఎస్టీ) ఎత్తివేయాలని, వారసత్వ చేనేత సంస్కృతిని కాపాడాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డికేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా



సీతారామన్ గారికి శుక్రవారం లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అధిక సంఖ్యలో చేనేత రంగంలోనే ఉపాధి పొందుతున్నారని చిన్నారెడ్డి గారు ఆ లేఖలో పేర్కొన్నారు.చేనేత రంగంపై గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ విధించడం వల్ల చేనేతపై ఆధారపడిన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చిన్నారెడ్డి వివరించారు.చేనేత రంగంపై జీఎస్టీని మినహాయింపు ఇవ్వాలని, వారసత్వ చేనేత సంస్కృతిని కాపాడాలని, గ్రామీణ చేనేత చేతివృత్తుల కుటుంబాలను ఆదుకోవాలని చిన్నారెడ్డి గారు ఆ లేఖలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కోరారు. ఈ మేరకు సెంటర్ ఫర్ మానిటరింగ్ రూరల్ ఇండియన్ ఎకానమీ అధ్యక్షులు జై ప్రకాష్ రాపోలు తనను కోరుతూ రాసిన లేఖను జత చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.రానున్న జీఎస్టీ సమావేశంలో చేనేత రంగానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు

# సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి : కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్

కొండమల్లేపల్లి, ఆగస్టు 23 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం భోజన విరామ సమయంలో కొండమల్లేపల్లి తాసీల్దార్ నరేందర్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 1 సెప్టెంబర్, 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ కొండమల్లేపల్లి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొమిరే సైదులు, బద్దెల అంజయ్య, బొమ్ము రవి, మందడి శ్రీకాంత్ రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 23 : రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నల్లగొండ జిల్లాలో శాంతియుత వాతావరణం నడుమ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలను శనివారం ఒక ప్రకటనలో కోరారు. నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని, ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్‌తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. మండప నిర్వాహకులు ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని, సోషల్ మీడియాపై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండప నిర్వహుకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించాలని పేర్కొన్నారు.

గణేష్ మండప నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలి

గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి

షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి

గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి

గణేష్ మండపాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి

గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజీ, షెడ్డు ఏర్పాటు చేయవలెను

గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం

× విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం, సూచనలు చేస్తారు.

× ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలి

× మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి

× సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవరికైనా సందేహాలు ఉన్నా సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా "గ్రీన్ ఇండియా- క్లీన్ ఇండియా" కార్యక్రమం

గోదావరిఖని : గోదావరిఖనిలో కృష్ణవేణి విద్యాసంస్థలలో శనివారం నాడు ఘనంగా గో గ్రీన్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మనాలి ఠాకూర్ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలను అందించడం జరిగినది. మరియు గో గ్రీన్ సందర్భంగా అమూల్యమైన సందేశాన్ని కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి, పర్యావరణం పట్ల అవగాహన పెంచేందుకు, పచ్చదనం ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినకృష్ణవేణి పాఠశాల యజమాన్యాన్ని కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా ? క్లీన్ ఇండియా", "ఏక్ పేడ్ ఏక్ జీవన్" ×"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" వంటి నినాదాలతో శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి ర్యాలీ ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు. "ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత. చిన్నప్పటి నుంచే పిల్లలలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగితే భవిష్యత్తులో మన దేశం పచ్చగా, పరిశుభ్రంగా మారుతుంది. ఒక చెట్టు నాటడం అంటే ఒక ప్రాణాన్ని రక్షించడమే. పిల్లల ఉత్సాహం చూసి ఆనందంగా ఉంది" అని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రీన్ ఇండియా లక్ష్యాన్ని చేరుకోవడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# నెల్సన్ బిజినెస్ కాలేజీ స్నాతకోత్సవం

హైదరాబాద్,పట్టభద్రులు తాము ఎంచుకున్న రంగంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని మాజీ ఎస్.కె జోషి పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్లో నెల్సన్ బిజినెస్ స్నాతకొత్తవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్లొమా, బిబియే, ఎంబీయే , డాక్టరేట్ ప్రోగ్రామ్లలో ఉత్తీర్ణత సాధించిన 120 మంది విద్యార్థులకు పట్టాలు అందించారు. ఆరంభించేందుకు ప్రేరణ గా నిలుస్తుందని సంస్థ డైరెక్టర్ త్రిమూర్తి అన్నారు.

# జగన్ జైలు రన్

# డిసెంబర్ లో గగన్ యాన్

నెల్లూరు, ఆగస్టు 23, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని రెడీ అవుతోంది. మరో మైలు రాయిని అధిగమించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. మిషన్ గగన్‌యాన్‌కు సంబంధించి ఇస్రో పెద్ద అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో గగన్‌యాన్-జీ1ని ప్రయోగించనున్నట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు.నాలుగు నెలల్లో ఈ రంగంలో అనేక విజయాలు సాధించామని నారాయణన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ ఏడాది చివరిలో, బహుశా డిసెంబర్‌లో మొదటి మానవరహిత మిషన్ జీ1ను ప్రయోగించనున్నారు. అర్ధ-మానవుడిలా కనిపించే వ్యోమిత్ర కూడా అందులో ఎగురుతారని ఆయన అన్నారు. భారత్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో గగన్‌యాన్ ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. విజయవంతమైన ఆక్సియం-4 మిషన్ నుండి ఇటీవలే తిరిగి వచ్చిన శుభాన్షు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం అనుభవం భారతదేశ సొంత గగన్‌యాన్ మిషన్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.గగన్‌యాన్‌కు సంబంధించిన అనేక ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి విజయం సాధించింది. అందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపే దిశలో ఇస్రో మరో అడుగు ముందుకు వేస్తోంది .ఈ నేపథ్యంలోనే గగన్‌యాన్ ఉ1 ప్రయోగాత్మక రాకెట్ ప్రయోగాన్ని 2025 చివరి మాసంలో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి ఉ1 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అదేవిధంగా ఈ గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి గగన్‌యాన్ ఉ 1, గగన్‌యాన్ ఉ2, గగన్‌యాన్ ఉ3 లాంటి రాకెట్ ప్రయోగాలను కూడా 2026లో చేపట్టేందుకు ఇస్రో ఒక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.అలాగే 2027 వ సంవత్సరంలో గగన్‌యాన్ భారత్ తొలి మ్యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఒక రోబోను తయారుచేసి ఈ రాకెట్ ప్రయోగంలో అమర్చి అంతరిక్షంలో పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధయ్యారు. అంతరిక్షంలోకి మానవులను పంపే ముందుగా ఈ రోబోను పంపి అక్కడ వివిధ పరిశోధనలు చేసి, ఆ సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందజేస్తుంది. అంతరిక్షంలోకి పంపిన రోబో హిందీ, ఇంగ్లీష్ భాషలలో పరిశోధనలు చేసిన సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందిస్తుంది. అంతరిక్షంలోకి వెళ్ళి అక్కడ వ్యోమగాములు ఎలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకునే వీలు ఉంటుందన్న అంశాలను కూడా ఈ రోబో అధ్యయనం చేసి శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. గగన్‌యాన్ ప్రధాన ప్రయోగానికి ముందుగా అంటే 2027 లో రాకెట్ ప్రయోగంలో రోబోను అమర్చి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది. మ్యాన్ మిషన్ సక్సెస్ చేయడం అంటే భూమి నుంచి అంతరిక్షంలోకి వాహక నౌక వెళ్లడమే కాదు.. అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి భూమి మీదకు క్షేమంగా రావడమే ప్రయోగం పూర్తి విజయంగా చూడాల్సి ఉంటుంది.ఇందుకోసమే ఇస్రో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో గగన్‌యాన్ మిషన్ చేపడుతున్న సందర్భంలో ప్రతి దశను సొంతంగా ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి అన్ని రకాలుగా పరీక్షలు చేపడుతోంది. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చేటప్పుడు వ్యోమగాములు ప్రయాణించే క్యాప్సిల్ క్షేమంగా భూమి మీదకు తీసుకురావడం కూడా అత్యంత కీలకం.. కాబట్టి ప్రయోగాన్ని చేపట్టి భూమి నుంచి అంతరిక్షంలోకి వెళ్లడం మొదలు పరిశోధన పూర్తయ్యాక తిరిగి భూమి మీదకు క్షేమంగా వచ్చేవరకు అన్ని దశలను ఎప్పటికప్పుడు విజయవంతంగా పరీక్షలు చేపడుతోంది ఇస్రో.



విజయవాడ, ఆగస్టు 23,అధికారం పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా వివిధ కేసుల్లో జైలుకు వెళ్తున్నారు. వల్లభనేని వంశీ నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి వరకూ చాలా మంది నేతలు జైళ్లకు వెళ్లారు. వారందర్నీ జగన్ ఆయా జైళ్లకు వెళ్లి పరామర్శించారు. పోసాని వంటి కొంత మందిని పరామర్శించలేదు. అదే సమయంలో లిక్కర్ స్కామ్ లో అరెస్టయిన వారెవర్నీ పరామర్శించలేదు. ఈ కేసులో అరెస్టు అయిన వారందరూ జగన్‌కు అత్యంత సన్నిహితులే. మిథున్ రెడ్డి .. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయనకు లిక్కర్ కేసుతో ఏం సంబంధం లేదని జగన్ పలుమార్లు ప్రెస్మీట్లలో చెప్పారు. అయితే సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోవడంతో చివరికి రాజంపేట ఎంపీ అరెస్టు కావాల్సి వచ్చింది. కానీ జగన్మోహన్ రెడ్డి ఇప్పటి వరకూ ఆయనను పరామర్శించలేదు. ఇరవై ఐదో తేదీన జగన్ .. మిథున్ రెడ్డిని పరామర్శించేందుకు రాజమండ్రి వస్తారని బొత్స సత్యనారాయణ ప్రకటించారు. కానీ ఒక్క రోజులోనే ఆ ప్రోగ్రాం క్యాన్సిల్ అయినట్లుగా బొత్స ప్రకటించారు. ఇక జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలను కూడా జగన్ పరామర్శించలేదు. వారిద్దరూ జగన్ కు అత్యంత సన్నిహితులు. ధనుంజయ్ రెడ్డి.. జగన్ సీఎంగా ఉన్న ఐదు సంవతర్సాల పాటు సీఎంవోలో చక్రం తిప్పారని అంటారు. అన్ని పనులు ఆయన చేతుల మీదుగానే జరిగేవని చెబుతారు. అలాంటి ధనుంజయ్ రెడ్డి అరెస్టు అయినా జగన్.. జైలుకు వెళ్లి పరామర్శించలేదు. కృష్ణమోహన్ రెడ్డి కూడా జగన్‌కు సన్నిహితులే. వీరిని కూడా ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు వస్తున్నాయి. లిక్కర్ కేసులో జగన్మోహన్ రెడ్డి పేరు కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. సిట్ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌లో జగన్ ప్రస్తావన ఉంది. అసలు ఈ లిక్కర్ స్కామ్‌లో అంతిమ లబ్దిదారుడు జగన్మోహన్ రెడ్డేనని సిట్ చెబుతోంది. ఇలాంటి సమయంలో లిక్కర్ కేసు నిందితుల్ని పరామర్శించకపోవడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందంటున్నారు. వారిని పరామర్శిస్తే అందరూ కలిసి ప్లాన్ చేశారని.. అందుకే వారి కోసం జైలుకు వచ్చారని ప్రచారం జరిగే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. లాయర్లు, న్యాయనిపుణుల సూచనల మేరకే జగన్.. తనకు అత్యంత ఆత్మీయులు అయినప్పటికీ లిక్కర్ కేసు నిందితుల్ని జైలుకు వెళ్లి పరామర్శించడం లేదని చెబుతున్నారు. అయితే

## కొంత మందికే పరామర్శ

టీడీపీ నేతలు మాత్రం జగన్మోహన్ రెడ్డి అందర్నీ బలి చేసి తాను తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పదమూడు నెలలు కావస్తుంది. ఈ పదమూడు నెలల్లో పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు ఏమైనా తీసుకున్నారంటే ఏవీ లేదనే చెప్పాలి. ప్రభుత్వ నిర్ణయాలు, హామీలు అమలు చేయకపోవడంపై నిరసనలు వ్యక్తం చేయడం మినహా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయా? అంటే శూన్యమే అని చెప్పాలి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి నెలలో రెండు సార్లు రావడం అందుబాటులో ఉన్న నేతలతో సమావేశం కావడం మినహా మరే రకమైన కార్యక్రమాలను చేపట్టలేదు. ఇక రైతుల సమస్యలపై జిల్లాలకు వెళ్లి వారి బాగోగులను తెలుసుకోవడం, అక్రమ కేసుల్లో ఇరుక్కున్న పార్టీ నేతలను పరామర్శించడం వంటి వాటితో సరిపెట్టేశారు. ఇక ఓటమిచెందిన తొలి నాళ్లలో ముఖ్య కార్యకర్తలతో జగన్ ముఖాముఖి అని హడావిడి చేసినా ఒకటి రెండు జిల్లాలతోనే సరిపెట్టేశారు. అందులోనూ స్థానికసంస్థల ప్రతినిధులు అధికార పార్టీకి వెళ్లకుండా ఉండేందుకు తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశాలు పెట్టి పార్టీలో కొనసాగితే రాజకీయ భవిష్యత్ ఉంటుందని భరోసా ఇచ్చారు. నిజానికి 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలయిన తర్వాత చంద్రబాబు ఊరికే కూర్చోలేదు. జిల్లాలను పర్యటించారు.నేరుగా జిల్లాలకే వెళ్లిన చంద్రబాబు నేతలు,కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఇప్పుడు ఓటమి భవిష్యత్ విజయానికి నాంది అని చెప్పి క్యాడర్ లో ధైర్యం నింపడంలో నాడు చంద్రబాబునాయుడు సక్సెస్ అయ్యారు. కానీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఎలా ఉన్నారో.. కోల్పోయినప్పుడు కూడా అదే స్థాయిలో తాడేపల్లి పార్టీ కార్యాలయాన్ని వీడటం లేదు. పాదయాత్ర చేస్తారనని అంటున్నాఅందుకు చాలా సమయం ఉంది. కానీ అంతకంటే ముందుగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించాలి. జిల్లా కేంద్రాల్లో అన్ని నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలు,నేతలను పిలిచి మాట్లాడాలి. వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం చేసిన తప్పులను వారి నుంచి తెలుసుకోవాలి. ఓపిగ్గా వినాలి. మరొకసారి అధికారంలోకి వస్తే అలాంటి తప్పులు దొర్లవన్నహామీ వారికి అక్కడే ఇవ్వగలిగాలి. అంతేకాని అధికారంలో ఉన్నప్పటి లాగానే కోటరీ మధ్య చిక్కుకుంటే పరిస్థితుల్లో మార్పు రాదన్న విషయం జగన్ గుర్తించాలన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి నేను ఉన్నాను.. నేను విన్నానంటూ జనం మధ్య నాడు వెళ్లినట్లే ఇప్పుడు క్యాడర్ మధ్యకు వైసీపీ చీఫ్ వెళ్లాల్సి ఉంది.

# బదిలీల్లో కులం రంగులు

శ్రీకాకుళం, ఆగస్టు 23, శ్రీకాకుళం జిల్లాలో వివాదాస్పదమైన ఓ కేజీబీవీ ప్రిన్సిపాల్ బదిలీ కొత్త మలుపు తిరిగింది. జిల్లాలో ఎప్పటి నుంచి నలుగుతున్న కళింగ వర్సెస్ వెలమ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ బదిలీ వ్యవహారంపై స్పందించిన దువ్వాడ శ్రీనివాస్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. కళింగ నాయకులను తొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం ప్రశాంతతకు మారు పేరు. అక్కడ రాజకీయం కూడా అంతే కూల్‌గా ఉంటుంది. వివాదాలు పెద్దగా ఉండవు. కానీ ఈ మధ్య కాలంలో అమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. లోలుగు కేజీబీవీలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ బదిలీ ఆయన మెడకు చుట్టుకుంది. ఆమెను కంచిలి కేజీబీవీకి బదిలీ చేయడంతో వివాదం రాజుకుంది. తనపై కక్ష పూరితంగా ఎమ్మెల్యే సిఫార్సుతోనే తనను బదిలీ చేశారని ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోపించారు. అంతే కాకుండా ఆమె ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. సౌమ్య ఆత్మహత్యాయత్నంతో వివాదం రాజకీయ రంగు పులుముకుంది. వైసీపీ దీన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కూన రవికుమార్‌ను టార్గెట్ చేసింది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో విచ్చలవిడిగా ఉద్యోగులపై కక్షసాధింపులకు దిగుతున్నారని వైసీపీ అనుకూల మీడియా స్టోరీలు ప్రచురించింది. ఇప్పటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా లేని ధర్మాన కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారు.కట్ చేస్తే సీన్‌లోకి వైసీపీ బహిష్కృత నేత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వచ్చారు. కూన రవికుమార్‌కు ఆయన మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అలాంటి బదిలీల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉండే ఎవరైనా ఉద్యోగాల్లో చేరుతారని చెప్పుకొచ్చారు. కానీ సౌమ్య విషయంలో రాద్ధాంతం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని చెప్పుకొచ్చారు.అటు కింజరాపు, ఇటు ధర్మాన ఫ్యామిలీపై దువ్వాడ శ్రీనివాస్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.”జిల్లాలో వారం రోజులుగా ఒక ట్రాన్స్‌ఫర్ చర్చనీయాంశంగా మారింది. ఒక ట్రాన్స్‌ఫర్ కోసం ఇంత రచ్చ జరగడం ఎప్పుడూ చూడలేదు. కలెక్టర్ చేసిన ట్రాన్స్‌ఫర్‌పై ఎందుకు రచ్చ జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్ సహజమే కదా. మరి ఇది ఎందుకు పొలిటికల్ వార్‌లా మారింది. కులాల ప్రస్తావన ఎందుకు వచ్చింది. దాడులు ఎందుకు జరుగుతున్నాయి? తటస్థ ఎమ్మెల్సీగా పరిశీలిస్తే చాలా విషయాలు వెలుగు చూశాయి. జిల్లావ్యాప్తంగా ఒక కులంపై దాడులు జరుగుతున్నాయి. టెక్కలి నియోజకవర్గంలో మరింత ఎక్కువగా ఉంది. అటెండర్ నుంచి ఆర్డీవో వరకు ఒక కులం వాళ్లే ఉన్నారు. అది మంత్రి కులానికి చెందిన వారు. మిగతా కులాలపై వేధింపులు సర్వసాధారణమైపోయాయి. నియంత్రుత్వపాలన సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. “ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళింగ కులానికి చెందిన నాయకులు ఎదుగుదల చూడలే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు దువ్వాడ శ్రీనివాస్. మంత్రి అచ్చెన్న చెప్పిన వెంటనే కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారని ఆరోపించారు. అచెన్న బాధితుడైన అధికారిని మాత్రం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఆయన ఏమన్నారంటే” మంత్రి అచ్చెన్న నిర్వాకం అందరికీ తెలిసిందే. వ్యవసాయ పనిముట్లు ఇచ్చే కంపెనీలతో డైరెక్ట్ మీటింగ్ పెట్టమని పేషీలో ఉన్న రాజమోహన్‌పై ఒత్తిడి తెచ్చారు. అది ఆయన చేయలేక ఒత్తిడి భరించలేక లెటర్ సెలవుపై వెళ్లిపోయారు. దీనిపై కృష్ణదాస్ ఏం చేస్తున్నారు. ఆయన్ని ఎందుకు పరామర్శించలేదు. అచ్చెన్న చెప్పాడని సౌమ్యను పరామర్శించారు. రాజమోహన్ అనుభవించింది మానసిక ఒత్తిడి కాదా... మంత్రి అచ్చెన్నపై విమర్శలు చేయరా. ఎందుకు ఒకే కులాన్ని టార్గెట్ చేస్తున్నారు.” కులాన్ని టార్గెట్ చేస్తున్నారని తమ బుర్రల్లోకి వెళ్తే మాత్రం గేమ్ స్టార్ట్ చేస్తామని ధర్మాన, అచ్చెన్నకు వార్నింగ్ ఇచ్చారు దువ్వాడ. “ఎవడిపై రౌడీయిజం చేయాలని అనుకుంటున్నారు. ఇదే జరిగితే అది మా బుర్రల్లోకి ఎక్కింది అంటే మాత్రం కచ్చితంగా ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్, అచ్చెన్నకు వార్నింగ్ ఇస్తున్నాను. మేం గేమ్ స్టార్ట్ చేస్తాం. మరో ఉద్యమం ప్రారంభమవుతుంది. జాతికి నష్టం జరుగుతుంటే కచ్చితంగా నేను నిలబడతాను. ఆ జాతితోపాటు మిగతా కులాలను అన్నింటినీ ఏకం చేస్తాం. ప్రాణత్యాగాలు చేయడానికైనా సిద్ధం. కొందరు చీడపురుగులను వాడుకొని కులంలో చిచ్చు రేపాలని చూస్తారు. వారిని కూడా టార్గెట్ చేస్తాం. కళింగ జాగృతి కోసం ముందడుగు వేస్తాం. కళింగ కులస్తుడిని కాబట్టే వైసీపీ నుంచి తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు దువ్వాడ. తాను ఉన్నన్ని రోజులు వారికి మునుగడ ఉండదనే ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అయినా తాను వెనక్కి తగ్గబోనని అన్నారు. “నేను కళింగ కులానికి చెందిన వాడినని సస్పెండ్ చేశారు. స్పీడ్‌గా ఉంటానని సస్పెండ్ చేశారు. నేను ఉంటే వారి ఉనికి ఉండదని సస్పెండ్ చేశారు. నన్ను ఎదుర్కొని దమ్ము లేక సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేస్తే హైదరాబాద్ వెళ్లి బట్టలు మడత పెట్టుకుంటానని అనుకున్నారు. కానీ రాజకీయాలలో మడతేయడానికి వచ్చాను. కులాన్ని వాడుకోవాలనుకుంటే ఎప్పుడో వాడుకునే వాడిని. ఇప్పుడు మాత్రం అన్ని కులాలను వాడుకుంటాను. అన్ని కులాలకు నాయకత్వం వహిస్తాను.

## హెచ్చరికలతో సరా

విజయవాడ, ఆగస్టు 23, మధ్యకాలంలో టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు చాలా ఎక్కువగా వాడుతున్న పదం నేను “95 నాటి చంద్రబాబుని.. ఎవరి అలసత్వాన్ని ఉపేక్షించను “అని. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అప్పటి స్ట్రిక్ట్ చంద్రబాబు మళ్లీ కనబడడం కష్టమేనా అని అనుమానాలు వస్తున్నాయి. వరుస పెట్టి పార్టీ నాయకులు వివాదాల్లో చిక్కుకుంటున్నా కొంతమంది హద్దు దాటి ప్రవర్తిస్తున్నా చంద్రబాబు హెచ్చరికలు వరకు మాత్రమే పరిమితం అయిపోతున్నారా అన్న చర్చ పార్టీ వర్గాల్లో సైతం మొదలైంది.ఈ ఒక్క నెలలోనే టిడిపి నాయకులు నాలుగు పెద్ద వివాదాల్లో చిక్కుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమా రిలీజ్ అవుతుంటే ఆ సినిమాను ఆడనివ్వం అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్ ప్రసాద్ హెచ్చరిస్తున్నట్టుగా ఉన్న ఆడియో రిలీజ్ అయింది. అందులో వాడిన దుర్భాషలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్ని తీవ్రంగా బాధపెట్టాయి. దానితో వాళ్ళు నిరసనలకి దిగారు. ఆడియో తనది కాదని ఎమ్మెల్యే ఎంత చెప్పినా చాలామంది అది ఆయనదే అని నమ్ముతున్నారు. చంద్రబాబు సైతం ఎమ్మెల్యేని పిలిపించి మందలించారు. కానీ ఇప్పటికీ ఆ వివాదం చల్లబడలేదు. నెల్లూరు అరుణ విషయం పార్టీ ఇమేజ్‌ను బాగా దెబ్బతీసింది. ఆమె సన్నిహితుడు యావజ్జీవ ఖైదీ శ్రీకాంత్‌కి పెరోల్ లభించేలా ఇద్దరు టిడిపి ఎమ్మెల్యేలు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. అది అటు ఇటు తిరిగి ఏకంగా హోంశాఖకు అంటుకుంది. ప్రస్తుతం శ్రీకాంత్ తిరిగి జైలుకు వెళ్లిపోగా అరుణ కూడా అరెస్టు అయింది. దీనిపై హోంమంత్రి స్వయంగా మీడియాకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తమను వేధిస్తున్నాడు అంటూ ఒక మహిళ మీడియా ముందుకు వచ్చారు. అసభ్యకరమైన వేధింపులు ఎదుర్కొన్నామని ఆరోపణలు చేశారు. దీని ఎమ్మెల్యే స్పందిస్తూ తనపై జరిగిన కుట్రగా ఖండించారు. ఇవన్నీ కూడా ఇండైరెక్టుగానో లేక ఆడియోలపరం గానో నేతలు వివాదాల్లో చిక్కుకున్నవి. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్ని పరిధిలూ దాటేశారు. విధుల్లో ఉన్న అటవీ సిబ్బందిపై తన అనుచరులతోపాటు దాడి చేసినట్టున్న విజువల్స్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిలో అటవీశాఖ డైరెక్ట్ గా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలో ఉంది. దీనితో ఆయన సీరియస్ అయ్యారు. మరోవైపు సీఎం చంద్రబాబు కూడా ఎవరిని వదిలిపెట్టొద్దంటూ పోలీసులను ఆదేశించడంతో ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. ఈ నాలుగు వివాదాలు ఒక్క నెలలోనే బయటపడడం అనేది ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలలో కొంతమంది ఎంత లెక్క చేయకుండా ప్రవర్తిస్తున్నారో అన్న నిజాన్ని బయటపెట్టింది. ఇలాంటి వివాదాలు వరుస పెట్టి బయటపడుతున్నా “చంద్రబాబు మండిపడ్డారు “ “నేతల్ని హెచ్చరించారు “ ఇలాంటి హెడ్డింగ్స్‌కి వార్తలు పరిమితం అవుతున్నాయి తప్ప ఆయన తనదైన శైలిలో యాక్షన్ తీసుకున్న సూచనలు కనిపించడం లేదు. 2024లో గెలిచి పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో అసభ్యకరమైన వీడియోలో కనిపించినందుకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు చంద్రబాబు. అలాంటి ఫైర్‌నే తెలుగు ప్రజలు చంద్రబాబు నుంచి ఎదురుచూసేది.నిజంగానే 1995-99 మధ్య చంద్రబాబు అంటే స్ట్రిక్ట్ పొలిటీషియన్, క్రమశిక్షణ కలిగిన అడ్మినిస్ట్రేటర్‌గా దేశవ్యాప్తంగా పేరు ఉండేది. ఆయన కూడా అది గమనించి “తాను 95మోడల్ చంద్రబాబు “గానే పని చేస్తానని పదేపదే చెబుతున్నారు. కానీ గ్రౌండ్ రియాల్టీ అలా కనిపించడం లేదన్న వాదన ఉంది. ఆయన మనసులో ఏముందో తెలియదు గానీ పార్టీ క్రమశిక్షణపరంగా సామాన్య తెలుగు ప్రజలు ఎదురుచూస్తున్న చంద్రబాబు పనితీరు ఇదైతే మాత్రం కాదు అనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

## విశాఖ చుట్టూ టౌన్ షిప్స్

విశాఖపట్టణం, ఆగస్టు 23, ప్రభుత్వం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా నగరీకరణ పై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు మరింతగా విస్తరించాలని భావిస్తోంది. నగరాల చుట్టూ కొత్తగా థీమ్ బేస్డ్ పట్టణాలు, టౌన్ షిప్ లు, సిటీస్ నిర్మించాలన్న ఆలోచన చేస్తోంది. నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా.. వారి అవసరాలకు అనుగుణంగా ముందే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే నీతి ఆయోగ్ విశాఖను ప్రత్యేక గ్రోత్ సిటీగా గుర్తించింది. నగరానికి అనుసంధానంగా పట్టణాలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దాదాపు 1000 ఎకరాల్లో భూమిని సేకరించనుంది. ఈ విధానాన్ని ఇతర నగరాల్లో కూడా అమలు చేయనున్నారు.విశాఖ నగరం చుట్టూ కొత్త తరహా పట్టణాలు రాబోతున్నాయి. అనకాపల్లి తో పాటు విజయనగరం ప్రాంతాల్లో థీం బేస్డ్ పట్టణాలను, సిటీలను, టౌన్ షిప్ లను అభివృద్ధి చేయనున్నారు. ఐటి, వైద్యం, పర్యాటక రంగం వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ సంస్థలను ఆశ్రయిస్తారు. ప్రస్తుతం విశాఖ జనాభా 21 లక్షలకు దాటింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త పట్టణాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది.విశాఖ పరిసర ప్రాంతాల్లో.. విజయనగరం తోపాటు అనకాపల్లి జిల్లాలు ఉన్నాయి. అక్కడ దాదాపు 1000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించారు. భూ సమీకరణ పథకం ద్వారా ప్రైవేటు భూములను సమీకరిస్తారు. భూమి యజమానులకు నష్టపరిహారం అందిస్తారు. అయితే ఇలా గుర్తించిన భూముల్లో ఐటి, పర్యాటకం, వైద్యం, వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో అభివృద్ధి చేస్తారు. ప్రైవేటు సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది

## ఆగని ఎమ్మెల్యేల తప్పిదాలు

అనంతపురం, ఆగస్టు 23, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు. వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

## ఇది నీటి కుంట కాదండి ప్రభుత్వ పాఠశాల



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23-ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగణమంతా నీటి కుంటలా మారింది. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విష పురుగులు, పాములు సంచరిస్తున్నాయి. దీంతోవిద్యార్థులుభయభ్రాంతులకుగురవుతున్నారు. పాఠ శాల ఆవరణం చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయినా విద్యా శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కు సహకరించండి

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23-స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.×రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ ఓటింగ్ బదులుగా ఈవీఎం ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదవడం జరిగిందని వాటికి బదులుగా బ్యాలెట్ పేపర్ ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. నంద్యాల నియోజకవర్గం పాండురంగాపురం గ్రామానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓను కోరారు. సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, శివరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## తాగి బండి నడిపారో కేసులే

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో 07 మందికి 39 వేలు జరిమాన**
**ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష..**
**ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23-తాగి బండి నడిపారో కేసులు నమోదు చేస్తామని. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని . అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా హెచ్చరించారు. ఆయన శనివారం విలేకరుల తో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ సూచనలతో ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా పేర్కొన్నారు. నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడిన 09 మందిని విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి నంద్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఇద్దరు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష వేయడంతో పాటు 07 మందికి 39, వేలు -జరిమాన విధించడం జరిగిందన్నారు. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారని ఆయన తెలిపారు .



# ఎస్సీ వర్గీకరణ దేశ వ్యాప్త దళితుల ఐక్యత రాజకీయ కుట్ర!!

**రత్నాకర్ మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్...**







విభారే. న్యూస్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 23 . ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా దళితుల ఐక్యత పై మోడీ, బిజెపి కుట్ర చేస్తున్నారని. మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రత్నాకర్ అన్నారు శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో ప్రధాన భాగస్వామి చంద్రబాబు నాయుడు అని విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తా ఉన్నాను, మిత్రులారా ఎస్సీ వర్గీకరణకు మొదట పంజాబ్లో1975 లో కాంగ్రెస్ బీజం వేస్తే, దాన్ని మోడీ దేశం మొత్తం చేశాడన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను, ఎస్సీ రిజర్వేషన్ పేరుతో, మనకి పడేసేది ఎంగిలి వెతుకులే మిత్రులారా, ఎస్సీ రిజర్వేషన్ వల్ల సుమారుగా లబ్ధి పొందేది నలుగురు మాత్రమే వందలో! వందలో నలుగురికి ఇచ్చే ఈ రిజర్వేషన్ ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ లిస్టులో ఉన్న 59 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతారట? అలాగే మోడీ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతారుట? ఇదే ఎస్సీ వర్గీకరణ మిత్రులారా, ఈ వర్గీకరణ ఈ దేశంలో ఉన్న సంపద విషయంలో అక్కర్లేదా, అలాగే భూములు, మోడీ,చంద్రబాబు క్యాబినెట్లో మంత్రి పదవులు, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు నియామకాల్లో, అలాగే ఇండస్ట్రీస్లో వర్గీకరణ అక్కర్లేదా? కేవలం ఎస్సీలకు పడేసే ఎంగిలిమితికిల్లో నేనా వర్గీకరణ? దళితుల మేనమామ, ముఖ్యంగా మాలల మేనమామ, ఎస్సీ వర్గీకరణ ముసుగులో, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని తొక్కేస్తా ఉంటే కనీసం నోరు మెదపకపోవడం, తన స్టాండ్ తెలియజేయకపోవడం చాలా బాధాకరం, ఇకనైనా మాలలంతా, మన ఉనికి చాటేందుకు, రోడ్లపై కొచ్చి, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి, లేకపోతే మాల సామాజిక వర్గం తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ముందు మిత్రులారా! ఈ కార్యక్రమంలో మాల బాలముని, మునమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గా సునీల్ రెడ్డి

విభారే న్యూస్ కర్నూలు ప్రతినిధి. ఆగష్టు 23 : బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా కర్నూలు నగరానికి చెందిన యెస్. సునీల్ కుమార్ రెడ్డి ని నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. సునీల్ రెడ్డి గారి స్వస్థలం కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సౌలహళ్లి గ్రామం. ఇంటర్మీడియట్ చదువుకొనే రోజుల్లో 2004 నుంచి ఏబీవీపీ కాలేజీ యూనిట్ సెక్రటరీగా ప్రస్థానం ప్రారంభించారు. ఆదోనిలోనే డిగ్రీ పూర్తి చేసి ఎంబీఏ,ఎంఏ జర్నలిజం కర్నూలు, తిరుపతి లో పూర్తి చేశారు .విద్యార్థి దశ నుండి ఏబీవీపీ కార్యకర్తగా ఆదోని లో ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడుగా ఆదోని మండల కన్వినర్ గా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆదోని లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక రకాలైన ఉద్యమాలు చేసారు. 2010 నుంచి 2014 కేంద్రంలోని అవినీతి కాంగ్రెస్ కి వ్యతిరేకంగా వైఎస్సి "యూత్ అగైనెస్ట్ కరప్షన్" పేరుతో అవినీతి వ్యతిరేక ఆందోళనలో జిలా రథయాత్ర నిర్వహించారు. ఆదోని రూరల్ గ్రామాల విద్యార్థులకు బస్ లు నడపాలని నిరసన కార్యక్రమాలు చేశారు. మహిళా జూనియర్ కళాశాల మైదానంలో ఆకతాయిలు ఆటకట్టించడానికి పోలీస్ వారితో ఎన్నో రకాల కార్యక్రమాల్లో చేశారు అలాగే జిల్లా జిల్లా కన్వీనర్ గా కర్నూలు కేంద్రంగా పనిచేశారు. జిల్లాలోని మారుమూల ఆయన పాములపాడు,జూపాడుబంగ్ల, ఆస్పరి, హోళగుంద ఆలూరు, శ్రీశైలం బండి ఆత్మకూరు లాంటి ప్రాంతాల్లో ఎబివిపి కమిటీ లు చేసి కాషాయ జెండా ఎగురవేసారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘం కంచుకోటలుగా పేరున్న డోన్, కోడుమూరు లాంటి ప్రాంతాల్లో సైతం ఏబీవీపీ కి పూర్వ వైభవం తీసుకుని వచ్చారు. 2011 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా కర్నూలు రాయలసీమ యూనివర్శిటీ ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కై 100 నిధులు కేటాయించాలని కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేశారు. 2012 లో,బిఈడి కోర్సు చేసిన వారికి ఎస్ జి టి అవకాశం కల్పించాలని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ అరెస్ట్ అవడం వారం రోజుల పాటు సబ్ జైల్ లో ఉండటం జరిగింది. 2014 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గా నెల్లూరు రాష్ట్ర మహాసభల్లో ఎన్నికై రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విశ్వవిద్యాలయాల విద్యలో రావాల్సిన మార్పులు సంస్కరణల కోసం ఉద్యమాలు నిర్వహించారు. ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులు ఇవ్వాలని రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేసి సాధించారు. నిరుద్యోగులకు, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు కేంద్ర ప్రభుత్వ స్కీముల ద్వారా ఉపాధి శిక్షణ కేంద్రాలు నెలకొల్పేలా భూమిక పోషించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు తిరుపతి కేంద్రంగా పూర్తి సమయం ఏబీవీపీ ఉద్యమాలలో పాల్గొంటూ రాష్ట్రం మొత్తం పర్యటనలు చేస్తూ ఎంతో మంది ఎబివిపి కార్యకర్తల అభిమానాలను చూరగొన్నారు. అనేక విద్యార్థి సమస్యల పైన ఉద్యమాలు చేసి కేసుల పెట్టించుకొని అనేక సమస్యల పైన పోరాటాలు చేయడం జరిగింది. అనంతరం 2017 లో బీజేపీ లో చేరి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా అనేక సమస్యల పైన ఉద్యమాలు చేసారు. పలు ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. సాదరణ కుటుంబం నుండి నేడు బీజేపీ యువజన విభాగం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడటం హర్షించదగ్గ విషయం అని కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామక్రిష్ణ ,ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య,మాజీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, రామస్వామి, ప్రేమ్ కుమార్, కాశీ విశ్వనాథ్ , సాయి ప్రదీప్ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైన సందర్భంగా మాతృసంస్థ ఎబివిపి కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్తలు మహేంద్ర ,సూర్య ,మహేష్ శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎబివిపి సంభాగ్ ప్రముఖ్ నాగఫణి శాస్త్రి,విభాగ్ కన్వీనర్ ఎర్రిస్వామి మరియు కార్యకర్తలు సన్మానించారు



# టి-చిప్ ప్రతినిధి బృందం ఆర్మ్, సినాప్సిస్, టి.ఎస్.ఎం.సి, ఫారడే సంస్థలతో సమావేశం తైవాన్

**భారత్ సెమీకండక్టర్ రంగాల మధ్య నైపుణ్య మార్పిడి అవకాశాల అన్వేషణ లక్షల కోట్ల విలువైన సెమీకండక్టర్ అవకాశాన్ని భారత్ వినియోగించుకునే దిశగా చర్చలు తైపీ**

/ హైదరాబాద్, విభారే న్యూస్ నెట్ వర్క్. ప్రతినిధి. ఆగస్టు 23, 2025: తైవాన్ పర్యటన రెండవ రోజు సందర్భంగా సందీప్ కుమార్ మక్తాల ఆధ్వర్యంలోని టి-చిప్ (టెక్నాలజీ?చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం) ప్రతినిధి బృందం ఆర్మ్, సినాప్సిస్, టి.ఎస్.ఎం.సి, ఫారడే టెక్నాలజీ వంటి అగ్రగామి సంస్థలతో ముఖ్యమైన చర్చలు జరిపింది. ఈ సమావేశాలు తెలంగాణ గ్లోబల్ సెమీకండక్టర్ రంగ విస్తరణకు మరింత బలాన్నిచ్చాయి. ఈ చర్చల్లో తెలంగాణను ప్రపంచ సెమీకండక్టర్ విలువ గొలుసులో కీలక కేంద్రంగా నిలపడం లక్ష్యంగా దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై దృష్టి పెట్టారు. ప్రపంచ సెమీకండక్టర్ ఉత్పత్తిలో దాదాపు 65 శాతం వాటా ఉన్న తైవాన్‌లోని ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య మార్పిడి, చిప్ రూపకల్పన?తయారీ రంగాలలో సంయుక్త కార్యక్రమాలకు మార్గం సుగమమైంది. ఆర్మ్ తైవాన్‌లో, ప్రపంచంలోని 99 శాతం స్మార్ట్‌ఫోన్లకు శక్తినిచ్చే ఆర్మ్ ప్రాసెసర్ సాంకేతికతను తెలంగాణలోని విద్యా, పరిశోధన, స్టార్టప్ రంగాలతో అనుసంధానించడంపై చర్చ జరిగింది. ఆర్మ్ ఆధారిత పాఠ్యాంశాలు, ఆవిష్కరణ శిక్షణా శిబిరాలు, ఇన్క్యుబేటర్ సహాయం వంటి అంశాలపై మాట్లాడారు. సినాప్సిస్ సంస్థలో, భద్రతా-చిప్ శిక్షణ, సంయుక్త ఆవిష్కరణ ప్రయోగశాలలు, మరియు చిప్ రూపకల్పనలో భద్రతా పరిశోధన?అభివృద్ధి అంశాలపై సహకారం గురించి చర్చించారు.






వీటి ద్వారా తెలంగాణ ఇంజనీర్లు ప్రపంచ చిప్ రూపకల్పన ప్రమాణాలలో ముందంజలో నిలిచే అవకాశం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ తయారీ సంస్థ అయిన టి.ఎస్.ఎం.సి సందర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అధునాతన చిప్ తయారీలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సంస్థతో విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సాంకేతిక పర్యటనలు, పరిశ్రమ?విద్యా సహకారం వంటి అంశాలను ప్రతినిధి బృందం చర్చించింది. తైవాన్‌లో అగ్రగామి ఫారడే టెక్నాలజీ సంస్థలో సిస్టమ్ ఆన్ చిప్ శిక్షణ, మేధోసంపత్తి రూపకల్పన, అధునాతన చిప్ డిజైన్ అవకాశాలపై చర్చలు జరిగాయి. ఇవి తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ రంగానికి కీలక నైపుణ్యాలుగా నిలుస్తాయి. స్ప్రింగ్ సెమీకండక్టర్ సీఈఓ కెన్ ఖూ, అలాగే డబ్ల్యూ.టి.ఐ.టి.సి ఆసియన్ అధ్యక్షుడు మారుతి కుర్మా హాజరుకావడం ద్వారా, ఈ టి-చిప్? మిషన్‌కు అంతర్జాతీయ పరిశ్రమ మరియు ప్రవాస భారతీయుల మద్దతు లభించింది. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ "ఈ చర్చలు తెలంగాణ సెమీకండక్టర్ నైపుణ్య మార్పిడి మార్గాన్ని నిర్మించడంలో పునాది రాళ్లుగా నిలుస్తాయి. ప్రపంచ అగ్రగాములతో అనుసంధానమవడం ద్వారా మా విద్యార్థులు, స్టార్టప్స్, పరిశోధకులు తదుపరి తరపు చిప్ ఆవిష్కరణలో అర్థవంతమైన పాత్ర పోషించేలా మేము సిద్ధం చేస్తున్నాం."

# కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి టంగుటూరి ప్రకాశం:జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 23- ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి ,ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు అయిన టంగుటూరి ప్రకాశం పంతులు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు గారు నిరుపేద కుటుంబంలో జన్మించి వారాలు చేసుకుంటూ కష్టపడి చదివి ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి కావడం జరిగిందన్నారు .ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు యోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, రాజనీతిజ్ఞుడిగా, విశేష ప్రతిభాశాలిగా కీర్తి గడించాడు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ భాషలలో మంచి ఆదరణ పొందేలా కృషి చేశాడు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చమని సవాలు చేసాడు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఎన్ . యుగంధర్ బాబు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి. ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**